క్లుప్తంగా

చెత్త విభజన తప్పనిసరి

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్



జరిమానా విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాధవి

సిద్దిపేటజోన్: ఇంట్లో ఉండే తడి, పొడి, హాని కర చెత్తను తప్పనిసరి వేరుచేసి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ సూచించారు. శనివారం పట్టణంలోని 40వ వార్డులో ఆయన చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. చెత్త సేకరణ, సెగ్రిగేషన్, శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించిన శిశురక్ష ఆస్పత్రికి జరిమానా విధించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాధవి, తదితరులు ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత

తొగుట(దుబ్బాక): మండల కేంద్రానికి చెందిన బుట్టి స్వామి రెండురోజుల క్రితం అనారోగ్యం తో మరణించాడు. విషయం తెలుసుకున్న తొగుట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2002వ సం వత్సరం పదో తరగతి విద్యార్థులు కలిసి రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, మహేందర్, శ్రీని వాస్ గౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందిస్తున్న చిట్టి దేవేందర్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామంలో మంద భూమవ్వ జ్ఞాప కార్థం మనవడు మంద భాస్కర్‌రెడ్డి సహకా రంతో 2022 జూన్ మాసం నుంచి 2023 జూన్ 3వ తేదీ వరకు గ్రామంలో పెళ్ళిళ్లు చేసిన 12 కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5,116లను డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు శనివారం అందజేశారు. దీంతో పాటు పదిలో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హౌజింగ్ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, సర్పం చ్ యాటెల్లి యాదమ్మ, ఎంపీటీసీ యాదన్న, గ్రేటర్ హైదరాబాద్ జాగృతి అధ్యక్షుడు అనం తుల ప్రశాంత్, రైతు సమన్వయ సమితి మం డల కో–ఆర్డినేటర్ దుర్గయ్య, బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు నూనె కుమార్ పాల్గొన్నారు.

త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో 5కే రన్



5కే రన్‌లో సీఐ భానుప్రకాశ్, కానిస్టేబుళ్లు తదితరులు

సిద్దిపేటఅర్బన్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం 3 టౌన్ పోలీసుల ఆధ్వర్యం లో 5కే రన్ నిర్వహించారు. సిద్దిపేటఅర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి అంబేడ్కర్ చౌరస్తా నుంచి తడకపల్లి బస్‌స్టాప్ వరకు 5కే రన్ నిర్వ హించినట్లు సీఐ భానుప్రకాశ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రతిరోజు యోగా, రన్నింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

రన్ ఫర్ హెల్త్‌ను విజయవంతం చేయండి

దుబ్బాక: ఈ నెల 5వ తేదీ సోమవారం దుబ్బాక పట్టణంలోని బైపాస్ రోడ్డు నుంచి చీకోడ్ గ్రామం వరకు నిర్వహించే 5కే రన్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దుబ్బాక ఎస్సై ఐత్తుల మహేందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక మండల పరిధిలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్ అందిస్తామన్నారు.

నిరుపేదలకు సాయంతోనే సంతృప్తి



నగదు అందజేస్తున్న కౌన్సిలర్ రహీం

గజ్వేల్‌రూరల్: నిరుపేదలకు అండగా నిల వడం ఎంతో సంతృప్తినిస్తుందని గజ్వేల్ పట్ట ణంలోని 10వ వార్డు కౌన్సిలర్ రహీం పేర్కొ న్నారు. మంత్రి హరీశ్‌రావు జన్మదినం సం దర్భంగా శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరె డ్డితో కలిసి రహీం రూ.5వేల చొప్పున ఇద్దరు నిరుపేదలకు రూ.10వేల ఆర్థికసాయం అం దించి అండగా నిలిచారు.

ఘనంగా రైతు దినోత్సవం

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎండ్లబండ్లపై రైతులు నిర్వహించిన ర్యాలీలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రైతు వేదికల్లో సమావేశం నిర్వహించి ఉత్తమ రైతులను సన్మానించారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని కొనియాడారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): దేశంలోనే తెలంగాణ నేడు రైతు సంక్షేమ పథకాల అమలులో ఆదర్శంగా నిలిచిందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, అటవీ అభి వృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని రైతు వేదికలో రైతు దినోత్సవ సంబ రాలు ఘనంగా నిర్వహించారు. ఇటిక్యాల గ్రామం లో నిర్వహించిన వేడుకల్లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలపై కళాకారుల బృం దం ఆటపాటలు అందరినీ ఆలోచింపజేశాయి. ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్‌ను ప్రత్యేకంగా అభి నందించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యానశాఖ అధికారి సునీత, ఎంపీపీ బాలేషంగౌడ్, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, రైతు బంధు మండల కో–ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసే నారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కొండపో చమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మం డలాధ్యక్షుడు నరేశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్య క్షుడు కిరణ్ పాల్గొన్నారు.



హుస్నాబాద్: రైతులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: ఒకప్పుడు కరువు, కాటకాలకు నిల యంగా మారిన హుస్నాబాద్ ప్రాంతం, బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతం కరువు రక్కసిని జయించి ప్రగతి పథంతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహిం చారు. అంతకుముందు వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి రైతు వేదికవరకు రైతులు నిర్వహిం చిన ర్యాలీలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ రైతులను ఎమ్మెల్యే సతీశ్ కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అనిత, సింగిల్ విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, వ్యవ సాయ శాఖ ఏడీ మహేశ్, ఏఓ నాగరాజు, మార్కెట్ కార్యదర్శి సుజన్‌కుమార్, రైతుబంధు సమన్వయ సమితి పట్టణ అధ్యక్షుడు రాజయ్య, కౌన్సిలర్లు భాగ్యరెడ్డి, రమాదేవి, కల్పన, సరోజన, శంకర్‌రెడ్డి, అయూబ్ పాషా, రైతులు పాల్గొన్నారు.



దుబ్బాక: మాట్లాడుతున్న ఎంపీపీ సంధ్య

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ముస్త్యాల, నాగపురి, కడవేర్గు, గుర్జకుంట, చిట్యాల, చేర్యాల క్లస్టర్‌లలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో పాల్గొన్న రైతులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ముస్త్యాల గ్రామ రైతు వేదికలో నిర్వహిం చిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాద గిరిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సం క్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ముస్త్యాల సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి, రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ తాడెం రంజితకృష్ణమూర్తి, రైతుబంధు జిల్లా సభ్యుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, ఏడీఏ తక్కోలు రాధిక, ఎంపీఈఓ మహబూబ్‌అలీ, ఉపసర్పంచ్ మీస రవితేజ తదితరులు పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్(గజ్వేల్): ఇటిక్యాలలో ఎడ్లబండ్లపై ర్యాలీ



దుబ్బాకటౌన్: ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ వనిత తదితరులు

గజ్వేల్‌రూరల్: పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నదా తకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాద వరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని శ్రీగిరిపల్లిలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా అహ్మదీ పూర్‌లో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చెరుకు చంద్రమోహన్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికా రులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేట(హుస్నాబాద్): బతుకమ్మలతో ర్యాలీగా వస్తున్న మహిళలు



చేర్యాల(సిద్దిపేట): ముస్త్యాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



సిద్దిపేటరూరల్: రాఘవాపూర్ రైతు వేదికలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవిచందర్‌రావు



మద్దూరు(హుస్నాబాద్): మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి



దుబ్బాకరూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పలత



బెజ్జంకి(సిద్దిపేట): ఎడ్లబండిపై ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ నిర్మల

పర్యావరణ రక్షణకు పాటుపడుదాం

దుబ్బాక: ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతీ రోజు సైక్లింగ్ చేయడం ఎంతో అవసరమని నెహ్రూ యువజన కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ అన్నారు. అంతర్జాతీయ సైక్లింగ్ దినోత్సవాన్ని పుర స్కరించుకొని నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యం లో శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సంయు క్తంగా సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సైక్లింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ శ్రీకాంత్, యువ జన సంఘాల నాయకులు రాజ్‌గౌడ్, దేవరాజ్, విజ య్, పీఈటీలు దేవరాజ్, రవి తదితరులున్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న నెహ్రూ యువజన కేంద్రం ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ తదితరులు

తూకంలో తరుగుపై నిరసన



రాస్తారోకో చేస్తున్న రైతులు

బెజ్జంకి(సిద్దిపేట): కొనుగోలు కేంద్రంలో విక్రయిం చిన వరి ధాన్యం కాంటాలో ఎక్కువ తూకం వేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని రేగు లపల్లె రైతులు స్టేజీ వద్ద గల రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బస్తాకు సుమారు 3 కేజీల ధాన్యం వరకు కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ తూకం వేయొద్దని డిమాం డ్ చేశారు. వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున ధాన్యాన్ని కాంటా వేసి వేగంగా మిల్లులకు తరలిం చాలని కోరారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ ప్రవీణ్‌రాజ్ రైతులతో మాట్లాడారు. ధాన్యం కాంటా వేసి తరలించేలా అధికారులతో మాట్లా డతామని హామీనిచ్చారు. రాస్తారోకో విరమించిన అనంతరం రైతులు తహసీల్దార్ విజయప్రకాశ్‌రా వుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రేగులపల్లె రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలలో చేరితే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ దేశిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వ హించారు. అంగన్‌వాడీ టీచర్లు, హెచ్‌ఎం, ఉపా ధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఇంగ్లిష్ మీడియంలో విద్యా బోధన చేస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠ శాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. నాణ్యమైన విద్యాబోధనతో నంగునూరు మండలంలో 18మంది విద్యార్థులు పది జీపీఏ సాధించారని చెప్పారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి మండలంతో పాటు అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ బడీడు పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని కోరుతూ కరపత్రాలతో తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించేలా ప్రత్యేక చొరవ తీసు కోవాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కోరారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు గంగాభగీరథీ, ఆంజనేయులు, నరేశ్, స్వప్న, సుమిత్ర, స్వామి పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో ఉపాధ్యాయులు ఇంటంటా తిరి గుతూ పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ప్రైవేట్ బడులకు దీటుగా విద్యాబోధన చేస్తు న్నామని చెబుతూ పిల్లలను బడిలో చేర్పించుకు న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దన్నపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రసులాబాద్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ఎంపీడీఓ అనురాధ శనివారం ప్రారంభించారు. మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో ర్యాలీగా ప్రతి ఇంటికి వెళ్లి బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల్లో కల్పిస్తున్న సౌక ర్యాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. కార్య క్రమంలో సర్పంచ్ స్వామి పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేం ద్రంలో శనివారం ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడీడు పిల్లలు బడిలో ఉండేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వ హించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: పట్టణంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల(సీఎం కేసీఆర్ బడి) ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సం దర్భంగా పాఠశాల హెచ్‌ఎం గాజుల రామచంద్రం ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి తమ పిల్లలను బడిలో చేర్చాలని వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ రాంచంద్రం, కౌన్సిలర్ సులోచన, ఉపా ధ్యాయులు ఉన్నారు.



రసులాబాద్‌లో బడి బాటలో పాల్గొన్న ఎంపీడీఓ అనురాధ



దుబ్బాకలో..

గజ్వేల్‌రూరల్: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పేర్కొన్నారు. మండల పరిధిలోని బెజుగామ గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి అం టూ శనివారం ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఘనంగా మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

సిద్దిపేటకమాన్: ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మంత్రి ఓఎస్‌డీ బాల్‌రాజు, కొం డం సంపత్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ కాశీనాథ్‌లు శని వారం కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్న పేషెంట్లకు, రోగుల సహాయకులకు పం డ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ కళా శాల డైరెక్టర్ విమలాథామస్, ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కిషోర్‌కుమార్, డీఎంహెచ్‌ఓ కాశీనాథ్, కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ సాయి, అభిమానులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామంచ గ్రామంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజారాధా కృష్ణశర్మ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనం తరం కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. కార్య క్రమంలో సర్పంచ్ సంతోషి విక్రమాదిత్య, ఎంపీ టీసీ లక్ష్మీయాదవరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, యూత్ విభాగ అధ్యక్షుడు వేణు, రైతులు, అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): నాచగిరి క్షేత్రంలో మండల బీఆ ర్‌ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీనృసింహుని ఆశీస్సులు మంత్రికి ఎల్ల వేళలా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ఎం పీపీ లతరమేశ్‌గౌడ్, ఎంపీటీసీ వెంకటేశ్‌గౌడ్, సీని యర్ నాయకులు యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: మంత్రి హరీశ్‌రావుకు పలువురు నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శని వారం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాచారం దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరిలు హైదరాబాద్‌లోని మంత్రి హరీశ్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, యువజన విభాగం నాయ కులు, సర్పంచ్‌లు ఘనంగా శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచు కున్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్, ఎంపీపీలు శ్రీదేవిచంద ర్‌రావు, బాలమల్లు, సీనియర్ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడు కలను ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌ప ర్సన్ ఆకుల రజిత ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్ బోజు రమాదేవి ఉన్నారు.



కొండపాకలో కేక్‌కట్ చేస్తున్న చిట్టి దేవేందర్‌రెడ్డి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని ప్రముఖ ఆలయాలు మోహినిపూర వేంకటేశ్వర ఆలయం, ఉమాపార్థీశ్వర కోటిలింగాల ఆలయం, శ్రీ శరభే శ్వర ఆలయం, శ్రీ సంతోషీమాత ఆలయం, షిరిడీ సాయిబాబా ఆలయంతో పాటుగా పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సీఎస్ఐ చర్చిలో, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానాలు, ఉచితంగా దుస్తుల పంపిణీ, అన్నదా నాలు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతిని ధులు, అభిమానులు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ తాడెం రంజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కేక్ కట్ చేసి రైతులకు తినిపించారు. కార్యక్రమంలో సర్పం చ్ ఎల్లారెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, రాజేశ్, అం జయ్య, గిరిధర్, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడు కలను శనివారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపా లిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఇంటిగ్రే టెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ కూరగాయల మార్కెట్ ఆవరణలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అదే విధంగా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభు త్వాస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.



చేర్యాల(సిద్దిపేట): కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పేదలకు దుస్తులు పం పిణీ చేస్తున్న నాయకులు



గజ్వేల్‌రూరల్: మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



చిన్నకోడూరు(సిద్దిపేట): కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



సిద్దిపేటకమాన్: కేక్ కట్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గజ్వేల్‌రూరల్: పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ప్రొటోకాల్ పాటించలేదని ఆగ్రహం

కొండపాక(గజ్వేల్): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా తీసుకొని నిర్వహిస్తున్న ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా కుకునూరుపల్లి రైతు వేదికలో ప్రోగ్రాం ఇన్ చార్జి వీరరాజు ఆధ్వర్యంలో శనివారం జరి గిన రైతు ఉత్సవ సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మంత్రి హరీశ్‌రావు ఫొటో లేకపోవడం గొడవకు దారి తీసింది. ప్రోగ్రాం ప్రారంభంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఫ్లెక్సీలో జిల్లాకు చెందిన మంత్రి హరీశ్‌రావు ఫొటోను ఎం దుకు పెట్టలేదని ఇన్‌చార్జి అధికారి వీరరాజును ప్రశ్నించారు. దీనికి జరిగిన తప్పిదంపై అధికారి సర్దిచెబుతుండగా కొం దరు నాయకులు రైతులను భోజనానికి పం పించారు. దీంతో తమను అగౌరవ పర్చారం టూ సద్గుణ వర్గీయులు గొడవకు దిగారు. కొద్దిసేపు స్థానిక నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మాజీ సర్పంచ్ రైతుబంధు సమితి కమిటీ సభ్యుడు కాచం నవీన్‌కుమార్ ఇరువర్గాల వారిని సముదా యించి గొడవను సద్దు మణిగించారు. కార్య క్రమంలో జెడ్పీటీసీ అనంతుల అశ్విని, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావు ఫొటోలేని ఫ్లెక్సీ